GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు

గురువారం 23-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి

- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి
- ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యురాలు అయి ఉండాలి
- రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2లో

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి
- వైరాలో రోడ్డుపై సీవరేజ్ రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు
- ప్రమాదాల నియంత్రణకు ఎన్.హెచ్. పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి
- 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



2లో



## ఆగని ఇసుక అక్రమ దందా...!

- ఆధార్ కార్డుతో అక్రమ వ్యాపారమా...?
- ఆంధ్రా టూ తెలంగాణాకు ఇసుక తరలింపు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

3లో

## కొత్తగూడెంలో తొలి ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ



- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ
- ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక
- సి ఎస్ ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోదని అన్నారు ,.ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి" :మంత్రి తుమ్మల**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్య వంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి,

మిగతా 6లో

### 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా-ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు."ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారని, ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అన్నారు,

# కొత్తగూడెంలో దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ యు జి , పోస్ట్ గ్రాడ్యుయేట్ పీజీ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్డీ కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యు జి సి తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. “ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని మంత్రి తుమ్మల అన్నారు, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ఎండిసి సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు, సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు.వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని” అధికారులను ఆదేశించారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు.“భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీ ఎంలు ఏపీ ఎంఎస్, సీసీల తో సమగ్ర సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా, నాన్ పర్ఫామెన్స్ రుణాలు ఎన్ పి ఏ లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు, వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై మాట్లాడారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని ,. ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి, వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రుణాల వసూళ్ల కోసం వారికి చివరి అవకాశం గా యూనిట్లను స్థాపించి , సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్‌హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించమని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన విధంగా, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి యూనిట్లను ఒకే షెడ్‌లో నిర్వహించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమగ్రత వ్యవసాయం ద్వారా, రైతులు , స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలుగుతారని అన్నారు,

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 22:** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు, వైరా, సతుపల్లి, మధిర, ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం -కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో ఇంకుడు గుంత నిర్మించి, రోడ్డుపై సీవరేజి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, ఎన్.హెచ్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా అక్టోబర్ 24న బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ విజిట్ చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29 నాటికి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో పాఠశాలల వద్ద ఉన్న రోడ్లపై స్కూల్ జోన్, గో స్లో రేడియం స్టిక్కర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల గేట్ వద్ద వారి సిబ్బంది ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. నగరంలో ఉన్న బస్ బే లను ఆడిట్ చేసి పాదచారులకు ఉపయోగకరంగా తయారు చేయాలని అన్నారు. నగరంలో వాణిజ్య వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను వారికి అప్పగించాలని అన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన సంఘటనలు గుర్తించి వారికి చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధనలు, ఏఐ సాంకేతిక వినియోగం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్ లో అవసరమైన చికిత్స వెంటనే అందించి మనుషుల ప్రాణాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు తప్పకుండా వెలగాలని, నగర ప్రాంతంలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండడానికి వీలు లేదని అన్నారు. రోడ్లపై ఎక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేదని, దీనికి సంబంధించి లారీ డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ రవాణా అధికారినీ ఆదేశించారు. దానవాయిగూడెం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే స్టార్ట్ చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. భారీ వాహనాల వల్ల జిల్లాలో 18 చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటిలో మొదటి దశలో 5 రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

# గోపాల్ నగర్ లో ఉన్న పది ఎకరాల భూమి కోసం 20 సంవత్సరాలుగా హైకోర్టుతో పోరాడిన స్థానికులు

**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల గోపాల్ నగర్ యుఎల్సీ ప్లాట్స్ యజమానులకు న్యాయం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని బుధవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ వినతి పత్రంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ గోపాల్ నగర్ కు చెందిన కాలనీవాసులు సుమారు పది ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యు ఎల్ సీ) కింద డిక్లేర్ చేసి అందులోని ప్లాట్లను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నిర్మాణాలను అడ్డుకుంది. దీంతో దాదాపు ఇరవై ఏళు ్లగా కోర్ట్ కేసుల తరువాత హై కోర్టు ప్రభుత్వ యు ఎల్ సి నోటిఫికేషన్ ఉత్తర్వులను రద్దు చేసి ప్లాట్ యజమానులకు అనుకూలంగా ఉత్తర్వులను జారీచేసింది. అయితే ఇంకా ప్రభుత్వ పరంగా మాకు ఎలాంటి అనుమతులు రాలేదు. కనీసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ను కూడా పునరుద్ధరించలేదు. అయితే ఇదే అదనుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పొలిటికల్ లీడర్లు, కొంతమంది దళారులు మా ప్లాట్ల యజమానులను ప్రలోభ పెడుతూ గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో యు ఎల్ సి సంబంధిత సమస్యలను తామే పరిష్కరిస్తామని తమకు డెవలప్మెంట్ అగ్రిమెంట్లు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి ఇప్పటికే కొందరి వద్ద అగ్రిమెంట్లు కూడా చేసుకున్నారు. తక్కువ పర్సంటేజ్ ఇస్తూ ప్రభుత్వ పరంగా చాలా సమస్యలు ఉన్నాయి అవన్నీ మేమే చూసుకుంటాము అంటూ నమ్మిస్తూ అగ్రిమెంట్లను చేసుకుంటున్నారు. దాదాపు ఇరవై ఏళ్ల సుధీర్గ పోరాటం తరువాత



మళ్లీ మా ఇళ్ల స్థలాలను వేరే వ్యక్తులకు అప్పగించడం ఇష్టం లేక మా స్థలంలో మేమే ఇళ్లను నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఉన్న మేమందరం మీ సహకారాన్ని కోరుకుంటున్నాం. మా ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వ పరంగా సమస్యలు లేకుండా చూసి మాకు ఇంటి నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల పరంగా సమస్యలు లేకుండా చూడగలరని కోరుతున్నాము. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వంతో మాటలాడి మీ అందరికీ సహకరిస్తాను అని ఎవరి బెదిరింపులకు లొంగకుండా తక్కువ పర్సంటేజీకి మీ ప్లాట్స్ ను అగ్రిమెంట్ చేసుకుని మోసపోకుండా మీ ఇళ్లను మీరే కట్టుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ ఓనర్స్ మురళి, వెంకటరెడ్డి, రవి వర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేశ్, గోపాల్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగని ఇసుక అక్రమ దందా...!

**భద్రాద్రి కొత్తగూడెం / ఎటపాక అక్టోబర్ 22:** అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుక మాఫియా వ్యాపారం ఆంధ్ర , తెలంగాణ సరిహద్దుల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఒకవైపు ఆంధ్ర ఆధార్ కార్డుతో గుండాల ఇసుక స్టాక్ పాయింట్ నుండి గృహ నిర్మాణ నిమిత్తం లబ్ధిదారు పేరుతో కొనుగోలు చేసిన ఇసుకను తెలంగాణ భద్రాచలానికి అక్రమంగా టిప్పర్లు , ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ ఉంటే , మరోపక్క ఎటపాక మండలం చింతలగూడెం , కన్నాయిగూడెం శివారు ప్రాంతాల్లో అనధికారికంగా డంప్ చేసిన ఇసుకను టిప్పర్లతో రాత్రిపూట యదేచ్ఛగా తెలంగాణలోని సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు వస్తున్న వార్తలు మండలంలో బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పేదల ఇంటి నిర్మాణాల పేరుతో ఇసుకను పక్కదారి మళ్లిస్తూ కొందరు జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని పలువురు రాజకీయ నాయకులు విమర్శిస్తున్నారు. దీనిపై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి సైతం వినతి పత్రాలు అందజేసినట్లు చెబుతున్నారు. ఇసుక స్టాక్ పాయింట్ నుండి కొనుగోలు చేసిన ఇసుకను ఆంధ్ర ప్రాంతంలోని లబ్ధిదారునకు మాత్రమే తరలించాలనేది ప్రభుత్వ నిబంధన. అయితే ఇసుక అక్రమ రవాణాదారులు ఆధార్ కార్డును స్టాక్ పాయింట్ వద్ద నామమాత్రంగా వాడుతూ ఇసుకను మాత్రం లబ్ధిదారు గృహం వద్దకు చేర్చకుండా వేరొక ప్రాంతానికి తీసుకెళ్లి డంపు చేసి తదనంతరం తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా తరలించి అధిక రేట్లకు అమ్ముకుంటున్నారు. దాంతో స్టాక్ పాయింట్ వద్ద జరుగుతున్న తతంగంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో పూర్తిస్థాయిలో ఇసుక స్టాక్ పాయింట్ వద్ద , ఆంధ్ర , తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తే తెలంగాణకు తరలిపోతున్న అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట పడినట్టే అని కొందరు చర్చించుకోవడం గమనార్హం. అయితే ఇసుక స్టాక్ పాయింట్ వద్ద గుత్తేదారును వివరణ కోరగా తమ వద్ద ఆధార్ కార్డుతో ఇసుకను కొనుగోలు చేస్తున్నారని , తదుపరి ఇసుక ఎక్కడకు తరలిస్తున్నారనేది తమకు తెలియదని , సంబంధం లేదని చెప్పడం జరిగింది. మరి సంబంధిత అధికారులు ఈ అక్రమ వ్యాపారంపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

# పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే పరికరాలపై విద్యార్థులకు అవగాహన**

**బాలానగర్ పోలీస్ ఓపెన్‌హౌస్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన**

**విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి**



**బాలానగర్, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఓపెన్‌హౌస్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసుల విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలను పరిశీలించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పొందారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు ఉపయోగించే ఆయుధాలు, పరికరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ (ఐపీఎస్), ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా డీసీపీ సురేష్ కుమార్ స్వయంగా విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను పరిశీలించడంతో పాటు, వాటిని ఏ విధంగా, ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయుధాల గురించి తెలుసుకుని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని డీసీపీ సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సమాజ భద్రత, దేశ రక్షణకు అమరులైన పోలీసుల త్యాగాలను వారోత్సవాల్లో భాగంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, బ్రైట్ కాన్సెప్ట్, హెచ్ఏఎల్ సెకండరీ, నావజ్యోతి, సదశివా, శ్రీ సాయి విద్యానికేతన్, విజన్ మోడల్ హై స్కూల్, సెయింట్ ఇజాక్ అడ్వంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఐటీ సెల్, క్లూస్ టీం, ట్రాఫిక్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.






# గుంత తీశారు.. మరిచారు..!

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు.
- పట్టించుకోని అధికారులు.

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** వర్షాకాలం కావడంతో డ్రైనేజీ కోసం గుంత తీశారు. దాదాపు 20 రోజులు గడుస్తున్న డ్రైనేజీ ఏర్పాటు చేయలేదు. తీసిన గుంతను అలాగే విడిచిపెట్టారు. కేశంపేట మండల కేంద్రంలో షాద్నగర్, ఆమనగల్ వెళ్ళే రహదారి పక్కనే డ్రైనేజీ ఏర్పాటు కోసం గుంతను తీశారు. తీసిన గుంతను అలాగే వదిలివేయడంతో అది ప్రమాదకరంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వర్షం నీరు ఇళ్లల్లోకి చేరడంతో డ్రైనేజీ ఏర్పాటు కోసం అధికారులు గుంతలు తీయించి తిరిగి వాటిని అలాగే వదిలిపెట్టేశారు. అక్కడ నివసిస్తున్న గృహాల ప్రజలు నిత్యం మురుగు వాసనతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఇండ్లలోకి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారి కావడంతో రోడ్డు ఇరుకుగా ఉండి వచ్చి వెళ్లే వాహనాలు ఇబ్బందులకు గురవుతున్నాయని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొద్దిపాటి వర్షం పడిన చిత్తడిగా మారి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, ఇప్పటికైనా ప్రమాదాలు చోటు చేసుకోకముందే సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ ఏర్పాటు చేయడమా, లేనియెడల ఆ గుంతను పూడ్చివేయడమా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల వైద్యానికి ప్రభుత్వ చేయూత..

- షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్.

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** పేద ప్రజలు వైద్యం కోసం ఎవరు గోసపడకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన శేరి నర్సమ్మ ఇటీవల ప్రమాదంలో గాయపడింది. ఆమె వైద్యం కోసం మంజూరైన 75 వేల రూపాయల ఎల్ ఓ సి ని ఆయన గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిద్దెల ముత్యాలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజా పాషా పాషా, బద్క మల్లయ్య, దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ బోద మల్లేష్, కటిక మహేష్, సిల్వేర్ చంద్రయ్య, కొండారెడ్డిపల్లి నరసింహ, దిద్దెల సురేష్, బార్కాస్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అటానమస్ కాలేజీల ఆగడాలను అరికట్టాలి

**నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నాయకులు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని అటానమస్ కాలేజీల ఆగడాలను రోజు రోజు పెచు మిరిపోతున్నాయని జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో బి టెక్ 4వ. సంవత్సరంలో 120 మంది గాను సుమారు 70 మందికి గ్రేస్ మార్కులు పేరిట డబ్బులు వసూలు చేసి అందరిని పాస్ చేయడం జరిగిందన్నారు. ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క యూజీ అటానమస్ స్టేటస్ రద్దు కోసం యుజిసి కి లేటర్ రాయాలి, జెఎన్టియు యూనివర్సిటీ ఉన్నదా అధికారులు అఫిలియేషన్ రద్దు చేయాలి, కాలేజీ 1,2,3 సంవత్సరాల విద్యార్థుల సమాధాన పత్రాలు తెప్పించుకొని యూనివర్సిటీ పరీక్షల విభాగం వారు ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించి ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సెమిస్టర్ యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం మరల చేసి అందులో దాగి ఉన్నటువంటి నిజానికి నిగ్గు తేర్చాలని విద్యార్థి సంఘాల తరపున మేము కోరుతున్నామని అన్నారు. అట్లానే ఒక్క ఏసీఈ కాలేజీలోనే ఇంత దందా నడుస్తా ఉంటే సుమారు 90 పైచిలుకు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నట్లు వంటి జేఎన్టీయూ అఫిలియేట్ కింద ఉన్నటువంటి ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎన్ని దందాలు చేస్తున్నాయి. ఖయూనివర్సిటీ పరీక్షల విభాగము యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఎంతో పకడ్బందీగా ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నా గానీ వాళ్ళ కళ్ళు కప్పి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు చేస్తున్నటు వంటి ఘరానా మోసాలను అడ్డుకోవాలని తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్



కాలేజీల యొక్క ఈ పాస్ చేసే దందాను అడ్డుకోవడానికి యూనివర్సిటీ, ప్రభుత్వము రెండు కలిసి ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ముందుగా ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క అఫిలియేషన్ రద్దు చేయాలని, యూజీసీ అటానమస్ ను రద్దు చేయాలని, అఫిలియేట్ యూనివర్సిటీగా యుజిసికి రికమండేషన్స్ పంపించాలి ఇటువంటి నీచమైన, హేయమైనా చర్యకు పాల్పడుతున్నటు వంటి గోపాలకృష్ణమూర్తి పైన క్రిమినల్ చర్యలకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ వారు దీన్ని చాలా లోతైన విశ్లేషణ చేసి విచారణ చేసి ఇంకో సారి ఏ కళాశాల యాజమాన్యాలు ఇటువంటి దందాలు చేయకుండా కట్టు దిట్ట మైనటువంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞతేజ, జవ్వాజి దిలీప్, ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్, తేజ, శ్రవణ్,సుజయ్,రంజిత్, శ్రీను, నిహన్, రాజ్ కుమార్, శ్రీనికేతన్, ఆనంద్, ధనుంజయ్, సాయి రామ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** దీపావళి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు బుధవారం గ్రామానికి చెందిన శివ సాయి క్లాత్ సెంటర్ యజమాని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోలే పోగు మురళి దుస్తులను పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు పండుగ రోజున నూతన వస్త్రాలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తిమ్మగాల నరసమ్మ ,తిమ్మగాళ్ల పారేశ,తిమ్మగల అంజమ్మ,తిమ్మగాల జంగమ్మ, తిమ్మగల పెంటమ్మ,మాల పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి కాలనీ 2వ రోడ్ లో శ్రీశ్రీశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు నిర్వహించిన మొదటి రోజు అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమమునకు నిర్వాహకులు యల్ . రాజ, యల్. నాగేశ్వరావు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అయ్యప్పస్వామికి జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ "అన్నదానం అన్నది అత్యున్నతమైన దానం. భక్తి, సేవ, సమర్పణ ఈ మూడు మనిషిని దైవత్వం వైపు నడిపిస్తాయి. అయ్యప్ప స్వామి కృపతో అందరికీ శాంతి, సౌఖ్యం కలగాలని కోరుకుంటున్నానని, తెలిపి స్వాములతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించారు . అనంతరం నిర్వాహకులు ప్రేమకుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, దాసరి వెంకట్, పోలేబోయిన శ్రీనివాస్, వెంకట్ , మండల రమేష్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.





## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ విజయం తథ్యం


**జోష్యం చెప్పిన సిహెచ్ ప్రభాకర్ గౌడ్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు సూచనలతో ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ బూత్ నంబర్.90 పరిధిలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ స్థానిక నాయకులు, రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఖద్రుద్దిన్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ కు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నేతలు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు చురుకుగా పాల్గొంటున్నారని, కాలనీలోని ప్రజల నుండి కూడా సానుకూలంగా స్పందన వస్తుందని గెలిచేది బిఆర్ఎస్ అభ్యర్థి సునీత గోపీనాథ్ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూమండ్ల అశోక్, తిరుపతి రావు, రమేష్ గౌడ్, రవీందర్, శారద తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న శంకర్ పల్లి ఫోటోగ్రాఫర్స్ యూనియన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన తన తోటి స్నేహితుడు కృష్ణ కు గత నాలుగు రోజుల క్రితం శంకరపల్లి పత్తేపురం బ్రిడ్జ్ పైన రాత్రి రెండు గంటల సమయంలో ప్రోగ్రామ్ ముగించుకుని తన బైక్ తీసుకొని సొంత గ్రామానికి ఏళ్ళర్తికి వెళుతుండగా అకస్మాత్తుగా ముందు ఉన్న వాహనం సడన్ గా రావడంతో అక్కడ ఉన్న డివైడర్ కు ఢీకొనడంతో తీవ్ర గాయాలయి ఉండటం చూసి అక్కడ ఉన్న స్థానికులు సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్ కి తరలించగా సమయానికి తీసుకెళ్లడంతో తప్పిన ప్రమాదం ఉదయం ఈ విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్లు యూనియన్ ప్రెసిడెంట్ రాజు, విజయ్ కుమార్ తన స్నేహితులు కలిసి 23,800 రూపాయలను తన కుటుంబానికి బుధవారం అందించడం జరిగింది మానవత్వం చాటుకున్న శంకర్ పల్లి ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ని అందరూ అభినందించారు.



## ఛట్ పూజకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**గండిపేట్, (క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఛట్ పూజను ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో నిర్వహించబోయే ఛట్ పూజ కార్యక్రమానికి హాజరు అవుతానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ కార్పొరేషన్ లో ఈ నెల 27న జరగబోయే ఛట్ పూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను చట్ పూజ కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ నెల 27వ తారీఖున బండ్లగూడ కార్పొరేషన్ హైదర్షాకోట్ లో చట్ పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా బీహార్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల ప్రజలు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆనందోత్సాహాల మధ్య అంతా కలిసి చట్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, వినయ్ రెడ్డి, హరీష్ గౌడ్,చట్ పూజ అధ్యక్షులు ధీరజ్ వర్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కురుపాటి నగేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందని భరోసా తెలిపారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో 55 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల గీత, బొడ్డు సతీష్ గౌడ్ , కురుపాటి సుదర్శన్, సామ్రాట్ కిరణ్, ఎలువర్తి జంగయ్య, లింగస్వామి, తరి సురేష్, నాగరాజు, మహేశ్వరం వెంకన్న, లింగస్వామి తదితరులు ఉన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**మందమర్రి టౌన్ అక్టోబర్ 22 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఏఎంసి క్రీడా మైదానంలో ఈనెల 26 తేదీన ఆదివారం సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బుధవారం జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యులు బెల్లంపల్లి గడ్డం వినోద్,సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ,నోబెల్ ఎంపవర్మెంట్ వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ జాబ్ మేళాకు, మందమర్రి,బెల్లంపల్లి, పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్లు వారు సూచన ప్రాయంగా అని తెలిపారు. ఈమెగా జాబ్ మేళాకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ జాబ్ మేళాలో దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. దాదాపు 7,000 మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ని అన్నారు. ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటి, డిజిటల్ మార్కెటింగ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థలు నియామకాలు చేపట్టనున్నట్లు, సాధ్యమైనంతవరకు అదే రోజు నియామక పత్రాలు అందే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి కే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో ముందుంటుందని వారు అన్నారు. ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారి సొంత ప్రాంతంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, గోగర్ల శోభన్ బాబు నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## బహుళ అంతస్తు నుండి పడి కార్మికునికి గాయాలు

**గండిపేట్, (క్రైం మిర్రర్):** తొమ్మిదవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కారు మీద పడి ఓ కార్మికుడు తీవ్ర గాయాలకు గురైన సంఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అత్తాపూర్ లో ఘటన జరగడంతో పెద్ద శబ్దం రావడంతో అపార్ట్మెంట్ వాసులు బయటకు పరుగులు తీశారు. పార్క్ చేసిన కారు మీద కార్మికుడిని చూసి భయభ్రాంతులకు స్థానికులు గురయ్యారు. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కార్మికుని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. కార్మికుడు ఫాల్ సీలింగ్ పనులు చేసే సాహేల్ గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 9 వ అంతస్తులో ఫాల్ సీలింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కార్మికుడుజారి పడ్డట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపనకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆహ్వానించిన మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్.



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ శివారులో నవంబర్ 3న జరిగే మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ విగ్రహాల ప్రతిష్టాపనకు ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శంకర్ పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షులు బండమీద వెంకటేష్ బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే గృహం లో కలిసి ఆహ్వానించారు. ఈనెల 30వ తేదీ నుండి3 వ తేదీ వరకు విగ్రహాల ప్రతిష్టాపనకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కలిసిన వారిలో కురుమ సంఘం నాయకులు ఉన్నారు.



## మంచిర్యాల డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి టౌన్ అక్టోబర్ 22 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ బుధవారం మంచిర్యాల డిసిపి ఐపీఎస్ ఏ.భాస్కర్ ని తమ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాల్వా బొకే తో సన్మానించారు. అనంతరం మందమర్రి ఏరియా కు సంబంధించి అక్టోబర్ 26 తేదీన బెల్లంపల్లి సింగరేణి ఏఎంసి గ్రౌండ్ నందు జరుగు మెగా జాబ్ మేళ%-%2025 గురించి,రామకృష్ణాపూర్ లో డిసెంబర్ 03 తేదీన నిర్వహించనున్న ఆర్కేపిఒసి పేస్ 2 ప్రజాభిప్రాయ సేకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి పాల్గొన్నారు.

## భార్య పుట్టింటి నుంచి రాలేదని భర్త ఆత్మహత్య

**గండిపేట్, (క్రైం మిర్రర్):** గొడవ పడిన భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని మనస్థాపానికి గురైన ఓ డ్రై క్లీనింగ్ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రై క్లీనింగ్ వ్యాపారం చేసే అయేష్ తన భార్యతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో భార్య పుట్టింటికి వెళ్ళింది తిరిగి రాలేదు. దీంతో మనస్థాపానికి గురైన ఆయేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న మృతుని భార్య ఘటన స్థలానికి చేరుకొని పోరున విలపించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# భార్య తన వద్దకు రావడం లేదనే మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** భార్య తన వద్దకు రావడం లేదనే మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకి పాల్పడిన ఘటన శంకరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్వర్తి గ్రామానికి చెందిన శివకుమార్ 22 డ్రైవర్ పనిచేస్తూ మూడు సంవత్సరాల క్రితం కొజ్జ గూడెం గ్రామానికి చెందిన శిరీష అనే యువతిని పెళ్లి చేసుకొని శంకర్పల్లిలో నివాసం ఉన్నాడు . కొన్ని రోజుల తర్వాత నివాసాన్ని కేసారానికి మార్చారు. కాగా 15 నెలల క్రితం కోడలు శిరీష గర్భం దాల్చడంతో ఆమె కొజ్జ గూడెం లోని అమ్మగారింటికి వచ్చింది. అదేవిధంగా శివకుమార్ కూడా ఎల్వర్తి లోని తల్లిదండ్రుల ఇంటికి వచ్చాడు . అప్పటినుంచి ఇంటి వద్దనే ఉంటూ పని చేసుకుంటున్నాడు. కాగా ఏడాది క్రితం శిరీష పాపకు జన్మనిచ్చింది. తల్లి గారి ఇంటి వద్ద ఉన్న శిరీషను వెల్వర్తికి రావాలని కుటుంబ సభ్యులతోవెళ్లి శివ కుమార్ పలుమార్లు అడిగాడు. శిరీష అతని తీరు నచ్చక అతనితో రావడానికి నిరాకరించింది. ఇది ఇలా ఉండగా 20వ తేదీ మధ్యాహ్నం సమయంలో శివకుమార్ తన కూతురును చూసేందుకు కొజ్జ గూడెం లో ఉన్న అత్తగారింటికి వెళ్ళాడు. అక్కడికి వెళ్లిన శివ్ కూమార్ భార్య అత్త మామలతో గొడవ పడ్డాడు. ఇంటికి వెళ్ళి తల్లి విజయలక్ష్మి బయట ఉండగా ఇంట్లో కి వెళ్ళి తలుపులు వేసుకొని వాటర్ పైప్ తో సీలింగ్ ఫ్యాన్ కు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తలుపులు వేసుకున్నది గమనించిన తల్లి విజయలక్ష్మి స్థానికుల సహాయంతో గొడ్డలి సహాయంతో తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్కు ఉరివేసుకొని కనిపించాడు. గ్రామస్తుల సహాయంతో ముందుగా శంకర్పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అనంతరం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయమై మృతుడి తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వండి

**గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించండి**

**భూ పోరాటం వర్ధిల్లాలి**

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి**



**క్రైమ్ మిర్రర్ (చేవెళ్ల):** అక్టోబర్ 23 ఈరోజు చేవెళ్లలోని భూపొరాట కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో 44 నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఇండ్ల పట్టాల కోసం భూ పోరాటం నిర్వహిస్తున్నారని, భూపో రాట కేంద్రంలో మంచినీళ్లు, కరెంటు మౌలిక సదుపాయాలు లేకున్నా మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తున్న ప్రభుత్వం కానీ అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎలక్షన్లు జరుగుతున్నప్పుడు మాత్రమే పేదవాళ్లు, పేద వారి ఓట్లు గుర్తుకు వస్తాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరు పేదల కోసం ఆలోచన చేసి భూ పోరాట కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని లేనిచో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ %చీఖీ×ఔ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి బాబురావు ఎలీషా యాదగిరి పాపయ్య పెంటయ్య లలిత భాగ్యమ్మ వెంకటమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**కల్వకుర్తి బీసీ జేఏసీ డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కల్వకుర్తి బిసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ నేతలు సదానంద గౌడ్, రుక్కుల్ గౌడు, గోపాల్ మాట్లాడుతూ.. 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి ,రాష్ట్రపతిని కలిసి బిసి రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.

# ఘనంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి :** భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో శ్రీశ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలను గ్రామ ఆడపడుచులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనమే త్తగా డబ్బు చప్పులతో నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి చుట్టు ప్రదక్షిణల అనంతరం శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రదక్షిణలో అనంతరం పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గంధమల్ల గోపాల్ గౌడ్,గౌడ సంఘం నాయకులు, యువకులు, సభ్యులు, మహిళలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.





# బిజేఎంసీలో పరిశుద్ధ్యానికి చొరవ

**కమీషనర్ బి.శరత్ చంద్ర**

**గండిపేట్, (క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్నామని కమీషనర్ బి.శరత్ చంద్ర వివరించారు. ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేషన్ పరిధిలో 12 డివిజన్ లోని హిమయత్ సాగర్, 20వ డివిజన్ లోని కాళీమందిర్ జంక్షన్, 17వ డివిజన్ లోని కిస్మత్ పూర్ ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. రహదారిపై స్వీపింగ్ చేస్తున్న సమయంలో వేగంగా వచ్చే వాహనాలను దృష్టిలో పెట్టుకోని అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు సురేష్, నరేందర్, వెంకటేష్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# దీపావళి వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్, (క్రైం మిర్రర్):** దీపావళి వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. దీపావళి వేడుకలను సోమవారం రోజున దీపావళి పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య మాజీ కౌన్సిలర్ ఉషారాణి నిర్వహించారు. దొంతులు ఏర్పాటు చేసి లక్ష్మీదేవి పూజలను నిర్వహించారు. కుటుంబ సభ్యులంతా కలిసి టపాసులు కాల్చారు. బొమ్మల కొలువును అందంగా అలంకరించారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

**గండిపేట్, (క్రైం మిర్రర్):** ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అవసరం అయితే ఉన్నతాధికారులను కలిసి సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నెక్నంపూర్ పరిధిలోని గోల్కొండ హిల్స్ కాలనీ, గోల్డెన్ వ్యూ కాలనీ ప్రాంత స్థానిక నివాసుల అభ్యర్థన మేరకు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిశీలనకు గాను బుధవారం రోజున కలసి కట్టుగా వెళ్ళారు. వాస్తవానికి హెచఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్ ద్వారా వెలసిన గోల్కొండ హిల్స్ కాలనీ వాసులు గత కొన్ని సంవత్సరాలుగా మంచి నీటి ఎద్దడితో బాధపడుతున్నారు. పలు మార్లు జలమండలి అధికారులను కలిసి వివరించామన్నారు. కొండ ప్రాంతమైన ఈ కాలనీకి ఎత్తైన ప్రదేశములో నీటి రిజర్వాయర్ కట్టమని గోల్కొండ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బిఆర్ఎస్ పార్టీ నాయకులు గత జూలై నెలలో విన్నవించమని గుర్తు చేశారు. ఎత్తైన ఈ ప్రదేశంలో రిజర్వాయర్ కట్టిన యెడల చుట్టూ ప్రక్కల రెండు, మూడు కిలోమీటర్ల వరకు గురుత్వాకర్షణ శక్తి ద్వారా నీటి సరఫరా చేయడానికి వీలవుతుందని, ప్రజ్ఞా వంతులు వారి అభిప్రాయాన్ని తెలియపరచారు. ఎంతో విలువైన స్థలం ఆది కూడా ఎత్తైన ప్రదేశములో ఉన్నదని, అన్నీ అనుకూల విషయాలపై స్థానికులు ఏకాభిప్రాయ తీర్మానం జత చేసి అభ్యర్థన గావించినను నీటి



రిజర్వాయర్ కట్టడానికి పూనుకోవడం లేదని, అందుకు చిత్త శుద్ధి లేని అధికారులు గమ్మున ఉండడం విచిత్రమని అన్నారు. దీంతో స్థానికులు నీటి ఎద్దడికి గురవుతున్నారనీ వాపోయారు. ఆ ప్రక్కనే ఉన్న హెచ్ఎండిఏ అప్రూవ్డ్ లేఅవుట్ ద్వారా వెలసిన గోల్డెన్ వ్యూ కాలనీలో మురుగు నీరు పోవటానికి సరియైన వ్యవస్త లేదని, ఎగుడు, దిగుడు రహదారులతో ఇబ్బందుల పాలవుతున్నామని, పారిశుధ్యం అసలు మచ్చుకు కూడా లేనే లేదని, వీధి దీపాలు లేనందువలన ఇక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన విధంగా పనులను చేపట్టాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేశారు.

# కల్వకుర్తిలో ఘనంగా స్వేరోస్ డే..






**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి డివిజన్ స్వేరో అధ్యక్షులు వట్టేపు కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో స్వేరోస్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన సేవామూర్తి అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, సేవా తపనతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గురుకుల విద్యా వ్యవస్థ ప్రారంభించి, విద్య ద్వారానే పేద పిల్లల జీవితాలు మారుతాయని విశ్వసించిన శంకరన్ స్వేరోస్ వ్యవస్థను సృష్టించారని వివరించారు..అలాంటి మహానుభావుడు ప్రారంభించిన ఆ గురుకుల వ్యవస్థ నుంచే పుట్టిన స్ఫూర్తిదాయక సంస్థే స్వేరోస్ నెట్వర్క్ అని అన్నారు. ఎస్.ఆర్. శంకరన్ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 22 న మనం స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలోసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దుబ్బ నాగేష్, భీమయ్య, వెల్దండ మండల స్వేరోస్ నాయకులు జంగిలి నిరంజన్, వంగూరు స్వేరోస్ నాయకులు మల్లేశ్, స్వేరోస్ ఫౌండేషన్ మెంబర్ అశ్విన్ కుమార్, డివిజన్ మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, జిల్లెల మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, బి ఆర్ ఎస్ వి నాయకులు దారమోని గణేష్, కృష్ణ, బుడుమ పాండు, అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం అగ్నికి ఆహుతి అయిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు

**గండిపేట్, (క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి డివిజన్ లక్ష్మి గూడ జల్ పల్లి వెళ్లే రోడ్డు మధ్యలో ప్రైవేట్ స్కూల్ బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. డ్రైవర్ హరి ప్రసాద్ అప్రమత్తమై స్కూల్ బస్సు రోడ్ పక్కన ఆపడం జరిగింది. పోగలు వస్తుండడంతో గమనించిన డ్రైవర్ బస్సును ఆపి దిగడంతో మంటలు పూర్తిగా అల్లుకపోయాయి. బస్సు పూర్తిగా కాలిపోయింది. ఫైర సిబ్బందికి ఫోన్ చేయడంతో సకాలంలో వచ్చి మంటలు ఆరిపారు కానీ అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులో స్కూల్ పిల్లలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఊపిరి పీల్చుకున్నారు. మైలార్ దేవ్ పల్లి పోలీస్ సిబ్బంది అక్కడికి వచ్చి కేసు నమోదు చేసుకున్నారు. (బస్ నెంబర్: టి ఎస్ 08 యు జి 8724) షార్ట్ సర్క్యూట్ కారణమని తెలిపారు పోలీస్ సిబ్బంది. ఇంకా పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉన్నది.

## కొమురం భీమ్ ఆశయాలను సాధించాలి



**మంచిర్యాల ,(క్రైం మిర్రర్):** కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐక్య విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో ఎస్టీ బాలుర వసతి గృహంలో కొమురంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ మాట్లడారు .ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి జేఏసీ చైర్మన్ చేరాల వంశీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట క్రాంతికుమార్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ సంజయ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**గండిపేట్, (క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరకు షేక్పేట డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్, జమీల్, రమేష్, సంపత్, శ్రీకాంత్ లతో పాటు మణికొండ మున్సిపాలిటీ నాయకులు సంగం శ్రీకాంత్, భాను చందర్, అశోక్ తిరుపతి, బిందు, అనూష, అంజలి, 26 లో ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, రేఖ, దేవి ప్రియ 29 లో స్థానికులు రాములు, కృష్ణా, యాదగిరిలతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, వెంకటేశ్, శ్రీనివాస్,ఆర్.పరమేశ్వర్, జె.అశోక్ కుమార, మూర్తి, యాదగిరి, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి పార్టీ నాయకులకు విశేష స్పందన వస్తుందన్నారు. బిఆర్ ఎస్ గెలుపే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని వెల్లడించారు.

## పబ్బతి తిరుమలయ్య కుటుంబానికి బియ్యం అందజత



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన రేషన్ షాప్ మాజీ డీలర్ పబ్బతి తిరుమలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు నేతృత్వంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారికి 100 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,మాజీ రైతు సమితి కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు,మాజీ వార్డ్ మెంబర్లు గాజుల ఉపేందర్,భయ్యా లింగయ్య యాదవ్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొరివి సైదులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న ,ప్రధాన కార్యదర్శి సంద జ్యోతి సీనియర్ నాయకులు నేతి కృష్ణయ్య ,కొరివి నరసింహ, మల్లబోయిన ప్రవీణ్, గాజుల సుదర్శన్, మన్నెం ధర్మయ్య, భయ్యా బుచ్చయ్య, దుండిగల వెంకన్న, భయ్యా ముత్తయ్య, గాజుల అమృతయ్య,నల్ల వీరయ్య,నక్క వెంకన్న,భయ్యా లింగయ్య, వనం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్య రంగాలకు పెద్దపీట: ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మిర్యాల నూతనకల్ గ్రామాలలో 10లక్షల వ్యయంతో చేపట్టిన ఉప ఆరోగ్య కేంద్రం (సబ్ సెంటర్లు ) నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడురీ...గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు ప్రజలకు సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రతి పల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మొబైల్ హెల్త్ యూనిట్లు, ఔషధ సరఫరా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు, శిశువులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఇరుగు కిరణ్,దరిపెల్లి వీరన్న,పసుల అశోక్ యాదవ్,పగిళ్ళ అశోక్ రెడ్డి,ఉప్పుల పాపయ్య, పాల్గొన్నారు.

# బడి "బాట" బాగాలేక విద్యార్థుల అవస్థలు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి ప్రాథమికొన్నత పాఠశాలకు వెళ్లే దారిగుండా చెట్లు, ముండ్లపొదలతో మూసుకుపోయిందని, అటుగా ఏవైనా వాహనాలు వస్తే, విద్యార్థులు పక్కకు జరిగే అవకాశమే లేకుండా పోయిందని, వెంటనే రోడ్డును బాగు చెయ్యాలని గ్రామ యువకులు అధికారులను కోరారు. మన ఊరు, మన బడి, మన పిల్లలే కావున కాపాడుకునే బాధ్యత మనదేనన్నారు. అధికారులు స్పందించి రోడ్డును వెంటనే, మరమత్తు చెయ్యాలని యువకులు కోరారు. స్కూల్ పక్కనే ఉన్న వేపచెట్టుకు కరెంట్ వైర్లు ఆనుకొని ఉన్నాయని, వర్షాలు వస్తున్న క్రమంలో పిల్లలను కరెంట్ వైర్లు ప్రమాదానికి గురి చేసే అవకాశముందన్నారు. చెట్లు, పొదల కారణంగా, ఇంతకు ముందే పలుమార్లు, స్కూల్ ప్రాంగణంలోకి విషసర్పాలు వచ్చిన సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై స్పందించి పిల్లలకు ప్రమాధాలు జరగకుండా చూడాలని, అధికారులను గ్రామ యువత కోరారు. ఈ సమస్యలను గ్రామ సోషల్ మీడియా వేదికగా వైరల్ చేస్తూ, సమస్యలను బహిర్గతం చేస్తున్నారు. ముందుకు వచ్చే నాయకుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.



# పెన్షనర్ల జీవించే హక్కుకు రక్షణ కల్పించండి.!

## రిటైర్డ్ ఉద్యోగుల కొవ్వొత్తుల నివాళి ప్రదర్శన



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులు కూడా పౌరులే అని వారికి రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు ఉన్నదని కానీ కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమ ఆర్థిక ప్రయోజనాలు అందకపోవటంతో బలవన్మరణం పాలవుతున్నారని వందలాది పెన్షనర్లు తమ ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మంలో కొవ్వొత్తులతో నివాళుల ప్రదర్శన నిర్వహించారు. తమకు జీవించే హక్కు కావాలని. ఉద్యోగ విరమణ చెంది 20 నెలలు కావస్తున్న తమకు రావలసిన ఆర్థిక బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ సమస్యలతో కొందరు బలవన్మరణం పాలవుతున్నారని ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయంగా రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లను ప్రదర్శించారు. నెహ్రూ నగర్ లోని పెన్షనర్స్ భవన్ నుండి జిల్లా పరిషత్ సమీపానగల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య పాల్గొని అనంతరం వారి నిర్దేశించి మాట్లాడుతూ 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన కమిషనర్లకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ సమస్యలతో బలవన్మరణం చెందారని వారి మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో 30 సంవత్సరములకు పైగా సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారికి న్యాయంగా రావలసిన జిపిఎఫ్. గ్రాచుటీ. కమ్యూటేషన్. సరెండర్ లీవ్ జీవిత బీమా తదితర ఆర్థిక బకాయిలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వారిని తీవ్ర ఆర్థిక ఇబద్దులకు గురి చేస్తున్నందున జిల్లా మంత్రివర్యులు జోక్యం చేసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేసి మరిన్ని బలవన్మరణాలకు తావు లేకుండా మానవ హక్కుల కమిషన్, జోక్యం చేసుకొని వారిని రక్షించాలని వారికి జీవించే హక్కును కాపాడాలని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణయ్య ఎం సుబ్బయ్య జిల్లా నాయకులు టీ జనార్ధన్ ఎస్ పూర్ణచంద్రరావు కాజా మొయినుద్దీన్ రాయల వెంకటనారాయణ. యు వెంకటేశ్వర్లు సాంబశివరావు డి కె శర్మ రాజారావు చావగాని బాబు హనుమంతరావు గురవయ్య భాస్కర్ రెడ్డి బాబురావు పనిరాజ్ కుమార్ మురళి వెంకటేశ్వర్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మొక్కజొన్న పశువులు, కోళ్ల దాణాకు ఎక్కువగా వినియోగించడంతో ఎక్కువ డిమాండ్ ఉండడం వల్ల జిల్లా వ్యాప్తంగా మెట్టు, వర్షాధారంగా సాగు చేస్తున్న పల్లం భూములలో మొక్కజొన్నను రైతులు సాగు చేసిన మొక్కజొన్న కోసేసి నూర్పిడి చేసే పనుల సమయంలో వర్షాలు కురవడంతో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో రైతులు కల్లంలోనే పంటను వ్యాపారులకు అమ్మేస్తున్న క్రమంలో ఇదే అదునుగా భావిస్తున్న దళారులు, వ్యాపారాలు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేస్తున్నారని దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించిన తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి. మొక్కజొన్నకు ప్రభుత్వం గిట్టు బాటు ధర 2,300 అయినప్పటికీ కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని, ప్రభుత్వం కొనుగోలు కెంద్రాలు ఏరాటు చేయకపోవడంతో దళారులు, వ్యాపారులు క్వింటాలు మొక్కజొన్న 1900 నుంచి 2వేలు వరకు కొనుగోలు చేసి డబ్బులకు వాయుదాలు వేస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని నిల్వ చేసేందుకు అవకాశం లేకపోవడం వల్లకూడా దళారులకు అమ్మేస్తున్నారు అన్నారు. రైతుభరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధర రావడంలేదని రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని, ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2,400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్ చేసారు.



# అందెల ఆగమయ్య కి నివాళులు అర్పించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య స్వర్గస్తులయ్యారని తెలిసి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందెల శ్రీరాములు నివాసానికి చేరుకొని ఆగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి నివాళులు అర్పించారు.